నందిగామలో మాజీ సర్పంచ్ తల్లి కౌసల్య దేనికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

దివ్యామృతమూర్తి కౌసల్య దేవికి నివాళి

నందిగామ డిసెంబరు 1 ప్రభాతవార్త నందిగామ మాజీ సర్పంచ్ వంకాయల రామ్ రెడ్డి మాతృమూర్తి దివంగత కౌసల్యదేవి చిత్రపటానికి ఆదివారం పలువురు రాజకీయ ప్రముఖులు, అధికారులు, బంధుమిత్రులు పూలుచల్లి నివాళులర్పించారు. మంచికి మారుపేరుగా నిలిచి ఎంతో మంది అభాగ్యులను కష్టకాలంలో ఆదుకొన్న కౌసల్యాదేవి సేవలను కొనియాడుతూ ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు. నివాళులర్పించిన వారిలో జిల్లెల్ల రామ్ రెడ్డి, రేగొండ రవిందర్ రెడ్డి, జిల్లెల్ల బాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ, చంద్ర పాల్ రెడ్డి, జంగ నరసింహులు, కావలి కృష్ణ,దాసరి వెంకటయ్య, పిట్టల రాములు, శ్రీకాంత్ గౌడ్ ,చించోటి కృష్ణ గౌడ్, నవపేట్ రవీందర్ గౌడ్,బి కృష్ణ, బి లింగం గౌడ్ ,కేశమోని అంజయ్య తదితరులు ఉన్నారు.

షాద్నగర్ ఏఎంసి డైరెక్టర్‌కు ఘన సన్మానం

షాద్నగర్ ఏఎంసీ డైరెక్టర్ చింతలపల్లి నర్సింలు సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నందిగామ డిసెంబరు 1 ప్రభాతవార్త షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలిలో డైరెక్టర్ గా నియమితులైన నందిగామ మండల కేంద్రానికి చెందిన రైతుబిడ్డ చింతలపల్లి నర్సింలు ను ఆదివారం కాంగ్రెస్ నేత, నందిగామ మాజీ ఎంపీటీసీ1 చంద్రపాల్ రెడ్డి, అబ్దుల్ రహీంలు శాలువావేసి ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జిల్లెల్ల రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ నరసింహులు, నందిగామ మాజీ ఎంపీటీసీ2 కొమ్ము కృష్ణ, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాములు, టైలర్ కృష్ణ, కుందారం వెంకటరెడ్డి, అంజి యాదవ్, బి లింగం గౌడ్ ,కేశమోని ఆంజనేయులు, ఎర్రగారి రమేష్ , తుప్పుడు శామయ్య, జాంగారి రాములు, కటికేనర్సింగ్, దుర్గా రమేష్, తదితరులు ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీలో కష్టపడు తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన నర్సింలు సేవలను గుర్తించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థి దశలోనే నైపుణ్యాన్ని వెలికి తీయాలి
తహసీల్దార్ నాగార్జున

తలకొండపల్లి డిసెంబరు 1 ప్రభాతవార్త మండల కేంద్రంలో ఆదివారం ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రజా పాలన వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు తలకొండపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకాంత్ తాసిల్దార్ నాగార్జున ఎఫ్సీఎస్ మండల చైర్మన్ బోల యాదగిరి, నాయకులు మల్లేష్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం నిర్వహణ నుండి ఉపాధ్యాయులను తప్పించాలి

మాట్లాడుతున్న సంఘం నాయకులు

బొంరాస్‌పేట్,డిసెంబర్ 01, ప్రభాతవార్త: మధ్యాహ్న భోజనం నిర్వహన నుండి ఉపాధ్యాయులను తపించి శాశ్వత పరిష్కారం చూపాలని యూటీఎఫ్ మండల అధ్యక్షులు గౌరారం గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రేగడి మైలారం ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మండల సభలో జిల్లా ఎన్నికల అధికారి రాములు ఆధ్వర్యంలో మండల నూతన కమిటీ ఎ న్నుకున్నారు. అధ్యక్షులుగ గౌరారం గోపాల్ ఉపాధ్యక్షులు, రమేష్ సల్మా ,లక్ష్మి ప్రధాన కార్యదర్శిగ, అలీముద్దీన్ కోశాధికారిగా రతన్ రాజు ఎ నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం గౌరారం గోపాల్ మహాసభలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అ ఎసంధానంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నాన భోజన పథకం అమలులో ఉన్న ఇబ్బందులు, లోపాల ఎ మూల కారణాల ఎ అన్వేషించకుండా పరిష్కరించకుండా కమిటీల ఎ వేస్తేనో భయభ్రాంతులకు గురిచేస్తేనో సమస్య పరిష్కరించబడదన్నారు. పైగా మరింత జటిలమవుతుందని మొదటగా చూడాల్సింది కుకింగ్ కాస్ట్. వాస్తవికంగా ఉన్న మార్కెట్ ధరలకు, వాటిలో వచ్చే హెచ్చుతగ్గులకు అ ఎగుణంగా కుకింగ్ కాస్ట్ పెంచబడాలి. జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు జిల్లా నాయకులు బసప్ప శివరాజ్ ఎఫ్ నర్సింలు కార్యదర్శి మల్లేష్ మండల కార్యదర్శిలు శివరాజ్ ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కార్యదర్శి నరేందర్ గౌడ్ సర్దార్ ట్రేజర్ అన్వర్ రవి తిరుపతి ఆనంద్ రావు అయుబ్ పాష ముద్దసిర్ వికాస్ మహిళా మణులు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పడిపూజలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షురాలు

రామచంద్రాపురం, డిసెంబరు1, ప్రభాతవార్త: రామచంద్రాపురం పట్టణంలో ఆదివారం గురుస్వామి చిన్నమైల్ మల్లికార్జున్‌రెడ్డి, చిన్నమైల్ ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, గురుస్వామి ఉమామహేశ్వర్ స్వామి సమక్షలో శబరీ గిరీశుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పూజా కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి తన కుటుంబ సభ్యులతో కలిసిపాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానిస్తున్న మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి

మార్కెట్ చైర్మన్‌కు జక్కు సన్మానం

ఆమనగల్లు, డిసెంబర్01, ప్రభాతవార్త: ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన యాట గీతనర్సింహ్మా ముదిరాజ్‌ను ఆమనగల్లు మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కు అనంతరెడ్డి అభినందించారు. ఆదివారం మైసిగండి గ్రామంలో ఒక కార్యక్రమం సంధర్భంగా జక్కు నూతన చైర్మన్‌ను శాలువాతో సత్కరించారు. ప్రభుత్వ ఆశయాలకనుగుణంగా రైతులకు మేలైన సేవలందించి ఆదర్శంగా నిలవాలని జక్కు ఆకాంక్షించారు. డీసీసీ కార్యదర్శి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మహిళలు తదితరులు ఉన్నారు.

శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయానికి భక్తుని విరాళం

దాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఆమనగల్లు, డిసెంబర్01, ప్రభాతవార్త: ఆమనగల్లు-జంగారెడ్డిపల్లి గ్రామ సరిహద్దులోని అంతరింతుర కొండపై వెలిసిన శ్రీ ప్రసన్నంజనేయస్వామి దేవాలయాభివృద్ధికి భక్తుడు ఉప్పుల అనూష ఆనంద్‌యాదవ్ విరాళం అందజేశారు. ఆలయంలోని గణపతి దేవాలయం లోపలి భాగాన్ని సుందరీకరణ చేపట్టేందుకు రూ. 26వేల రూపాయలను ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు. ఆదివారం ఆలయ ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో దాతలు విరాళం అందజేయగా భక్తులతో కలిసి ఆలయ అభివృద్ధి కమిటీ దాతలను శాలువాతో సత్కరించారు. ఉప్పుల రాములు యాదవ్, చెరుకు వెంకటయ్య, పరమేశ్‌గౌడ్, దుడ్డు ఆంజనేయులు, పర్వతాలు, రవిందర్, కావటి కొండల్, రాంచంద్రయ్య, కృష్ణ, నరసింహ్మా, తిరుపతయ్య, దోనాదుల కుమార్, మహేశ్ తదితరులు ఉన్నారు.

కుల్కచర్ల లో ప్రజా పాలన విజయోత్సవాలు
-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు

వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో నాయకులు, ఉపాధ్యాయులు.

కుల్కచర్ల, డిసెంబర్ 01, ప్రభాతవార్త ః తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా తొమ్మిది రోజులు విజయోత్సవాలు మొదలయ్యాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్.ఆంజనేయులు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వివిధ గ్రామాల పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన వివిధ సంక్షేమ పథకాలతో ప్రజలకు అందుబాటులో సంవత్సరకాలం పూర్తయిందని ము ఎముందు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో తెస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీమ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, సీనియర్ నాయకులు తమ్మలి రామచంద్రయ్య, మాజీ ఎంపిటిసి ఆనందం, బక్కని శ్రీనివాస్, భరత్ రెడ్డి, అంతారం విజయ్,పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు తులసి నాయక్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ఎస్.నారాయన్‌రెడ్డి

ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎస్.నారాయన్‌రెడ్డి

పెద్దేముల్, డిసెంబరు 1, ప్రభాతవార్త: కోటపల్లి మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి నిరుపేదలకు అండగా ఉంటు తనవంతు ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికిచెందిన గిడ్డ మహేశ్వరి మృతిచెందడంతో భాధిత కుటుంబానికి తనవంతు సహాయంగా రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సహాయంచేయడంలో కలిగే తృప్తి మరెందులోలేదని అన్నారు. మునుముందు కూడా నిరుపేదలకు సహాయం చేయడానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో యండి మైపూస్, హర్షవర్ధన్‌రెడ్డి, మౌలానా, సి.ఆనందం, పి.నాగేందర్, పీటర్ యాదప్ప, ఏసు, రత్నం, ఎల్లప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో దాగియున్న ప్రతిభను వెలికితీయాలి
మండల విద్యాదికారి నర్సింగ్‌రావు

పెద్దేముల్, డిసెంబరు 1, ప్రభాతవార్త: విద్యార్థులలో దాగియున్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలని మండల విద్యాదికారి నర్సిం గ్‌రావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పునురుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు.వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులు మొదటి బహుమతి బి.అంబిక జడ్‌పిహెచ్‌ఎస్ పెద్దేముల్, రెండవ బహుమతి జడ్‌పిహెచ్‌ఎస్ తట్టెపల్లి, మూడవ బహుమతి పి.రవళి (కేజిబివి మారెపల్లి)లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా యంఈఓ నర్సింగ్‌రావు మాట్లాడుతూ పోటి పరిక్షల ద్వారానే విద్యార్థులలో దాగియున్న ప్రతిభను వెలికితీయవచ్చని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ముందుగా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఐటీఐ ప్రారంభానికి సిద్ధం..పరిశీలన

ఘట్‌కేసర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ సమీపంలో నిర్మించిన బాలికల ఐటీఐ ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్నది. కొండాపూర్‌లోని ప్రభుత్వభూమి 3 ఎకరాలలో హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఆధ్వర్యంలో రూ.7 కోట్లతో బాలికల ఐటీఐని నిర్మించారు. నిర్మాణ పనులు తుదిదశకు చేరుకోగా డిసెంబర్ 10వ తేదీలోపు ఐటీఐని ప్రారంభించేందుకు హెచ్ఏఎల్ అధికారులు నిర్ణయించారు. ఈమేరకు ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డితో కలిసి అధికారులు ఐటీఐ భవనాన్ని సందర్శించి ఏర్పాట్లపై చర్చించారు. భవనం ఆవరణ శుభ్రంగా ఉండే విధంగా చూడాలని, పిచ్చిమొక్కలు తొలగించాలని, పెండింగ్‌లో ఉన్న చిన్న పనులను పూర్తి చేయాలని సూచించారు. ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ శంకరయ్య, డిటిఓ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ అనిల్, ఇంచార్జ్ సురేందర్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కృత్రిమ మేధస్సుపై సంస్కృతి జాతీయ సదస్సు

ఘట్‌కేసర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త: కృత్రిమ మేధస్సు (ఏఐ)తో నూతన అవిష్కరణలు సృష్టించవచ్చని టెక్నికల్ అడ్వజరీ సర్వీసెస్, టెక్నాలజీ అండ్ సాఫ్ట్‌వేర్ బిజినెస్ గ్రూప్ చీఫ్ ఇన్నోవేషన్ గ్లోబల్‌హెడ్ బాలప్రసాద్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి కళాశాలలో సంస్కృతి జాతీయ సదస్సు (ఎస్ఎంఎన్‌సీ ఎఎల్ఓటి-2024) నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా బాలప్రసాద్ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి 250 మంది ప్రతినిధులు పాల్గొని తమ పరిశోధనా పత్రాలను ప్రదర్శించారు. ప్రముఖ నాపుణులు డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ తిరువీధుల గోపికృష్ణ, ఆన్‌లైన్‌లో ప్రసంగాలు చేశారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ దింగ్స్ తాజా పరిమాణాలు, విలువైన సమాచారాన్ని అందించారు. అనంతరం నిర్వహించిన సాంకేతిక సెషన్లు పరిశోధకులను తమ ప్రదర్శనలు, ఆలోచనలు పంచుకోవడానికి ఒక వేదికగా మారాయి. సెషన్ల చర్చల్లో నిండుగా సాగి, పాల్గొనే వారి మధ్య సహకారం, సృజనాత్మకతను పెంచాయి. ఈకార్యక్రమంలో సంస్కృతి కళాశాల డైరక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్‌రెడ్డి, కన్వీనర్ ప్రొఫెసర్ షేక్‌ఆపీన్‌బాబు, ప్రిన్సిఆల్ పి.జానకీరాములు, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కొండా శ్రావణ్‌కుమార్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కె.శివకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుపండుగకు తరలిన రైతులు

ఘట్‌కేసర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాన్‌పూర్‌లో జరిగిన రైతుపండుగకు ఘట్‌కేసర్ మండలం నుంచి అధిక సంఖ్యలో రైతులు తరలివెళ్లారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొన్న రైతు సదస్సుకు మండల వ్యవసాయాధికారి ఎంఎ.బాసిత్ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ ఎదులాబాద్, కొర్రెముల, వెంకటాపూర్, అంకుశాపూర్, కొండాపూర్, ప్రతాపసింగారం, అవుషాపూర్, చౌదరిగూడ తదితర గ్రామాల నుంచి రైతులు బస్సులలో తరలివెళ్లారు. రైతు సదస్సులో ఘట్‌కేసర్ ఏఓ బాసిత్, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, డైరక్టర్లు గోపు బాల్‌రాజ్, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డితో పాటు రైతులు అక్కడికి వెళ్లి వివిధ ప్రదర్శనలను తిలకించారు. ఆధునిక వ్యవసాయ పరికరాలపై కొత్త సాగు విధానాలు, వ్యవసాయ అనుబంధశాఖలు, పామాయిల్‌సాగు, పాడిపశువుల, గొర్రెల పెంపకానికి సంబంధించిన స్టాల్స్‌ను రైతులు సందర్శించగా అధికారులు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

శాస్త్ర, సాంకేతిక ప్రదర్శనతో విద్యార్థులకు విజ్ఞానం

ఘట్‌కేసర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త: విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని డైరక్టర్ జి.శ్వేతారెడ్డి అన్నారు. చౌదరిగూడ విజయపురికాలనీలోని రోటర్‌డామ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 2024 సైన్స్ వారోత్సవాలు నిర్వహించారు. పాఠశాలలో ఆరు రోజుల పాటు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభా ప్రాటవాలను చాటారు. విద్యార్థులు టీచర్ల సహకారంతో తయారు చేసిన శాస్త్ర సాంకేతిక నమునాలను ప్రదర్శించి వాటి పనితీరును వివరించారు. రక్తపోటు, మధుమేహం వ్యాధి పరీక్షలను చేశారు. తల్లిదండ్రులు పిల్లల ప్రదర్శనలను చూసి వారి ప్రతిభను కొనియాడారు. మహిళల్లో వచ్చే సర్వికల్ క్యాన్సర్, వ్యాక్సిన్‌పై సదస్సును నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.శనివారం తల్లిదండ్రులతో వచ్చిన పిల్లల కు క్యాన్సర్ వ్యాక్సిన్ వేయించుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.రూపారెడ్డి, డాక్టర్ మహతి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులను నుంచి ఎన్ఎఫ్‌సీ ఖాళీస్థలాన్ని కాపాడాలి

ఘట్‌కేసర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ హెచ్ఎండిఏ వెంచర్‌లో ఖాళీ స్థలాన్ని కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలని కోరుతూ మాజీ వార్డుసభ్యులు వేముల మహేశ్వర్‌గౌడ్, ఎండి.రహిముద్దిన్‌లు ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్, కమీషనర్‌లకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం వారు చైర్‌పర్సన్ పావనియాదవ్, కమీషనర్ చంద్రశేఖర్‌ను కలిసి వినతి పత్ర ం అందజేశారు. ఎన్ఎఫ్‌సీనగర్ సర్వేనంబర్లు 180, 251 నుంచి 260 వరకు మొత్తం 151-22 ఎకరాలలో ఎన్ఎఫ్‌సీనగర్ హౌసింగ్ సొసైటీ పేరుతో లేఔట్ చేశారని తెలిపారు. మొత్తం 151-22 ఎకరాల వెంచర్‌లో ప్రజా అవసరాల కోసం పలు చోట్ల ఖాళీ స్థలాలను వదిలిపెట్టారని పేర్కొన్నారు. ఎన్ఎఫ్‌సీ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు అక్రమంగా 7 ఎకరాల వరకు రఘువీర్‌సింగ్ అనే వ్యక్తికి విక్రయించారని తెలిపారు. వెంచర్‌లో ప్రజాఅవసరాలకు కేటాయించిన ఖాళీ స్థలాలను అన్యాక్రాంతం చేశారని విచారణ జరిపి అక్రమంగా అమ్మిన స్థలాలను స్వాధ్నం చేసుకొని విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ వార్డుసభ్యులు మహేశ్వర్‌గౌడ్, రహిముద్దిన్‌లు విజ్ఞప్తి చేశారు.

అవినీతి రహిత సమాజానికి సహకరించాలి

ఘట్‌కేసర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త: సమాజంలో అవినీతి నిర్మూలనకు అందరూ సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ లింగాపూర్‌లోని కమ్యూనిటీ హాలులో పవర్‌గ్రిడ్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా అవినీతి, లంచగొండితనం నిర్మూలనకు ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలంటూ ప్రతిజ్ఞ చేశారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించారని, అవినీతికి వ్యతిరేకంగా కేంద్రంలో సెంట్రల్ విజిలెన్స్ కమీషన్, రాష్ట్రంలో అవినీతి నిరోధకశాఖ పనిచేస్తున్నాయని తెలిపారు. అధికారులు ఎవరైనా లంఛాలు డిమాండ్ చేస్తే సీవీసీ, ఏసీబీలకు ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ రిటైర్డ్ మేనేజర్ మల్లారెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు గుర్జకుంట నర్సింహ్మ, బర్ల అనిత, నాయకులు వేముల గోవర్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యువతలో డ్రగ్స్ దుర్వినియోగం..నివారణపై శిక్షణ

ఘట్‌కేసర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త: యువతలో డ్రగ్స్ దుర్వినియోగ ం, నివారణపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఏయూ అధ్యాపకులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ)లో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. యువతలో మాధకద్రవ్యాల దుర్వినియోగం, జోక్యం, నివారణకు వ్యూహాలు, అవగాహన, పునరావాసం అనే అంశంపై ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరై శిక్షణ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర విద్యా, బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంగౌడ్, టిజిఏఎన్‌బి డైరక్టర్ సందీప్‌శాండిల్య, ఐపీఎస్ అధికారి సాయిచైతన్యలు హాజరై అధ్యాపకులకు శిక్షణ నిర్వహించారు. వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ మల్లేశ, అడ్మిషన్స్ డైరక్టర్ డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావు, ప్రోగ్రామ్ అధికారులు పురుషోత్తం, నవీన్, శ్రీనివాస్‌రావు, రాజేందర్‌తో పాటు 51 మంది అధ్యాపకులు మెడిసిన్, అగ్రికల్చర్, ఎంబిఏ, ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ తదితర విభాగాల అధ్యాపకులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో గేదె మృతి

సిర్గాపూర్, డిసెంబరు 1, ప్రభాతవార్త: విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని అంతర్గాంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు నారాయణరెడ్డి శనివారం నిత్యం లాగానే గేదెను సాయంత్రం ఇంటికి తీసుకువస్తున్న క్రమంలో గ్రామ శివారులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కట్ట వద్ద కరెంటు తీగకు తాకడంతో గేదె అక్కడికి అక్కడే మృత్యువాడ పడింది.

పూడూరు మండలంలో జరిగిన వ్యాసరచన పోటీల్లో గెతుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఇఓ సాయిరెడ్డి తదితరులు

వ్యాసరచన పోటీలతో విద్యార్థులకు మంచి పరిజ్ఞానం
ఎంఇఓ సాయిరెడ్డి

పూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త : వ్యాసరచన పోటీలవల్ల విద్యార్థులకు మంచి పరిజ్ఞానం వచ్చే అవకాశం ఉందని మండల విద్యాధికారి సాయిరెడ్డి పేర్కొన్నారు.ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఆదివారం పూడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాలలో పునరుద్ధరింప దగిన శక్తివనరులు (రెనివెబుల్ ఎనర్జి సోర్సెస్)అనే అంశంపై విద్యార్థులకు మండలస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని 12 ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలకు చెందిన 60మంది విద్యార్థులు పాల్గొనగా తెలుగు మీడియంలో మంచన్‌పల్లి విద్యార్థిని ప్రథమబహుమతి గెలుచుకుంది.కడ్మూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాగుల భరత్,పామెన జగదీష్‌లు ద్వితీయ,తృతీయ బహుమతులు గెలుపొందారు.ఇంగ్లీష్ మీడియంలో చెన్‌గోముల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సభా ప్రథమస్థానం సాధించగా, కంకల్,పూడూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ద్వితీయ,తృతీయ స్థానాలను పొందారు.ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేసిన ఎఇఓ సాయిరెడ్డి మాట్లాడుతూ వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచారని అభినందించారు.ఈ కార్యక్రమంలో అమ్మా ఆదర్శపాఠశాల చైర్మన్ రత్నమ్మ,ప్రధానోపాధ్యాయులు హన్మంత్‌రెడ్డి,ఉపాధ్యాయులు రాంప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

చాప కింద నీరులా స్థిరాస్తి వ్యాపారం

యాచారం డిసెంబర్1, ప్రభాత వార్త గడిచిన రెండు సంవత్సరాలుగా స్థిరాస్తి వ్యాపారం నిలిచిపోయి గత నాలుగు నెలలుగా చాపకింద నీరులా యాచారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రోజుకి 30 స్లాట్లు నామోదు జరిగి జోరుగా రిజిస్

పంతు నాయక్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన దశరథ్ నాయక్, రాఘవేందర్

పంతు నాయక్ సేవలు చిరస్మరణీయం

మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, ఎర్రోళ్ల రాఘవేందర్

కడ్తాల్, డిసెంబరు 1, ప్రభాత వార్త: ఆమనగల్ మాజీ ఎంపీపీ గిరిజనుల ముద్దుబిడ్డ రామావత్ పంతు నాయక్ సేవలు చిరస్మరణీయమని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ అన్నారు. గిరిజన జాతి కోసం తన జాతి అభ్యున్నతి కోసం ఎంతగానో పోరాడిన మహానీయుడు పంతు నాయక్ అన్నారు. అలాంటి పంతు నాయక్ ఈరోజు తమ మధ్యన లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన భౌతికంగా లేకపోవచ్చు కానీ ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉన్నాయని వారు అన్నారు. ఆదివారం ఆయన వర్ధంతి సందర్భంగా మైసిగండిలో ఆయన విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్ ప్రియా రమేష్, మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, పంతు నాయక్ కుమారుడు భాస్కర్ నాయక్ నాయకులు కృష్ణ గోపాల్ రాజ్ కుమార్ అంజి జగన్ శ్రీకాంత్ భాస్కర్ శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలిపంతు నాయక్ ఆధ్వర్యంలో..

మైసిగండి గ్రామాభివృద్ధికి, మైసమ్మ ఆలయాభివృద్ధికి సహకరించిన రామావత్ పంతునాయక్ 17వ, వర్ధంతి వేడుకలను ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలిపంతు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ కమిటీ సభ్యులు బాలాజీ సింగ్, టి పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, అమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యట గీత నరసింహ, వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు యాచారం వేంకటేశ్వర్లు గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి, ఆమె కుటుంబ సభ్యులు రామవత్ పంతునాయక్ సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలిపంతునాయక్, తహసీల్దా ర్ జ్యోతి, కుమారుడు ఆర్.పి.భాస్కర్, రాహుల్, నాయకులు బిక్యానాయక్, అనంతరెడ్డి, సత్యం, చేగురి వెంకటేష్, నరేష్ నాయక్, రమచంద్రి, వినోద్, బిచ్యానాయక్, జహీర్, లాల్, హీరా సింగ్, పాండునాయక్, మాధారం శ్రీరాములుగౌడ్, మాధారం యాదగిరిగౌడ్, రెడ్యానాయక్ తదితరులు ఉన్నారు.

పాలమూరు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, డిసెంబర్ 1, ప్రభాత వార్త : పాలమూరు జిల్లాను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వందేళ్ల అభివృద్ధిని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం మైసిగండిలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత నర్సింహా, వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడారు. ప్రతి ఏడాది రూ.20 వేల కోట్లు నిధులు జిల్లా అభివృద్ధికి మంజూరు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారుని, ఉమ్మడి జిల్లాలో వలసల గోస.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఏడాది ముగియకముందే కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్ళల్లో ఆనందం ఖాతాల్లో కనక వర్షం కురుస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారని అన్నారు. డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యట నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు యాచారం వేంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి బిక్య నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్, నాయకులు అనంతరెడ్డి, నరేష్ నాయక్, చేగురి వెంకటేష్, శేఖర్ గౌడ్, సత్యం, యాదయ్య గౌడ్, రమచంద్రి నాయక్, జోహార్ లాల్, శబ్బు, జంగిర్ బాబా, ఇమ్రాన్, హిరా సింగ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

శ్రావణికి సర్కారి కొలువు.. అభినందించిన గ్రామస్తులు

కేశంపేట డిసెంబర్ 1 ప్రభాతవార్త పేదింటి ఆడ బిడ్డ అనుకున్నది సాధించి కల నెరవేర్చుకుంది.అత్యున్నత స్థాయికి ఎదగాలన్న అమ్మాయి స్వప్నం సాకారమైంది. కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన అవ్వారి శ్రీనివాస్,రమాదేవి దంపతుల చిన్న కూతురు శ్రావణి ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 4 పరీక్షల్లో ప్రతిభ కనబరిచి జూనియర్ అసిస్టెంట్ (కమీషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్స్,రంగారెడ్డి) ఉద్యోగం సాధించింది.ఇందులో భాగంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్తులు శ్రావణిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన దిద్దెల జంగయ్య, దిద్దెల ముత్యాలు,చాకలి శేఖర్,ఆకుల రామకృష్ణ,ఖాజపాష,బడ్క తిరుపతయ్య,రాజేందర్,రొయ్యల జంగేశ్,మొహిజ్ ఖాన్,తరుణ్ సాయి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసు కిష్టయ్య వర్ధంతి వేడుకలు

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 1, ప్రభాతవార్త ఃఃః

ఎంపి ఈటల రాజందర్‌కు వినతి

మేడ్చల్, డిసెంబర్ 1, ప్రభాతవార్త : మేడ్చల్ మండలంలోని గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి 4వ వార్డులోని ఏజీ కాలనీ పార్కు అభివృద్ధి కొరకు ఎంపీ నిధులు కేటాయించాలని కోరుతూ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆ వార్డ కౌన్సిలర్ సరస్వతి మోహన్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. కౌన్సి లర్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఎంపీ నివాసానికి వెళ్లి ఆయనను కలిసి కోసం సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఆదివారం ఎంపీ నివాసానికి వెళ్లి ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు మహేష్, సుభాష్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, శ్రీనివాస్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వంతో రూ.ఐదు లక్షల బీమా

టిడిపి జిల్లా నాయకులు కొంగర వెంకట్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త: టిడిపి పార్టీ సభ్యత్వం రూ.వందతో తీసుకుంటే రెండేండ్ల పాటు రూ.ఐదులక్షల ప్రమాద భీమా లభిస్తుందని టిడిపి రంగారెడ్డి జిల్లా నాయకులు కొంగర వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంచాల మండలం, చిత్తాపూరం, తాళ్లపల్లి గూడ గ్రమాల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గ మాజి ఇంచార్జి చింతకింది చక్రపాణీతో కాలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులను, ఎంపిటిసిలను, కౌన్సిలర్లను గెలిపించుకోవాలన్నారు. పేద ప్రజలకు టిడిపి పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేందర్, వంగల కృష్ణ, చిత్తపూరం భద్రయ్య, పి. మల్లేష్ నాయకులు తదితరులున్నారు.

నందిగామలో వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ డిసెంబరు 1 ప్రభాతవార్త కాలం చాల విలువైందని, కృషి, పట్టుదల,సాధించాలనే తపన, ఆత్మవిశ్వాసం ఉంటే విజయాలు మన సొంతమవుతయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యార్థులకు సూచించారు.ఆదివారం నందిగామ మండల కేంద్రంలోఉన్నా జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గత ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశాయని, సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు ప్రాధాన్యత ఇచ్చి కార్పొరేట్ స్థా యిలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు దైవ భక్తి,దేశభక్తిని అలవర్చుకో వడంతో పాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో తాసిల్దారు రాజేష్, ఎండిఓ సుమతి,ఎంఈఓ శ్రీనివాస్ , ప్రధానోపాధ్యాయులు సుధాకర్,కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లెల్ల రామ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు,మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేవల్లె కుమార్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్లుచింతలపల్లి నర్సింలు,మల్లేష్ ,నాయకులు జిల్లెల్ల బాల్‌రెడ్డి,కావలి కృష్ణ, పురుషోత్తంరెడ్డి, అడ్వ కేట్ అంజి, నర్సింగ్ ,బి. జంగయ్య గౌడ్, శ్రీకాంత్ గౌడ్, యువ సత్త లక్ష్మన్, కుందారం వెంకటరెడ్డి, ఎండి గన్నీ, దాసరి వెంకటేష, మంకాల శ్రీశైలం,గ్రామ కమిటీ అధ్యక్షుడు,పిట్టల రాములు, టైలర్ కృష్ణ,కేశమోని ఆంజనేయులు, బి.లింగంగౌడ్, జంగారి రాములు, ఉపాధ్యాయులు సాగర్, నర్సింలు, తదితరులున్నారు.

గుడి కాదు.. బడి ముఖ్యం

దేశం అభివృద్ధి చెందాలంటే విద్యాభివృద్ధి కావాలి
పాలకులు ఎవరైనా విద్యకు ప్రాధాన్యమివ్వాలి
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రొఫెసర్ హరగోపాల్

షాద్‌నగర్, డిసెంబరు 1 (ప్రభాతవార్త) : దేశం అభివృద్ధి చెందాలంటే గ్రామ గ్రామాన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, విద్య ద్వారానే సమాజం మార్పు చెందుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని సాయిరాజా ఫంక్షన్‌హాల్‌లో డీటీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి.చంద్రారెడ్డి ఉద్యోగ విరమణ, విద్యా సదస్సు అభినందన సభకు కార్యక్రమాలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు ప్రొఫెసర్ హరగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ పాలకులు వస్తున్నారు.. పోతున్నారు కానీ విద్యా వ్యవస్థలో మాత్రం మార్పు రావడం లేదన్నారు. విద్యా నిర్వీర్యానికి పాలకులే కారణమని, తాను మాత్రం షాద్‌నగర్‌లో విద్యకు మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నానని, పాఠశాలలలో సమస్యలు ఉంటే వెంటనే స్పందించి తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ హయాంలో విద్యను విధ్వంసం చేశారని, ఎక్కడ కూడా సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. రైతాంగానికి తాగు, సాగు నీరు అవసరమని, వాటి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. తాను చిన్న కుటుంబం నుండి వచ్చానని, విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టంచేశారు.

విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చని, కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య కు బడ్జెట్ తగ్గిస్తున్నాయని, అది సరైనది కాదన్నారు. గత పాలకులు

విద్యా సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్, పాల్గొన్న ప్రొఫెసర్ హరగోపాల్, సత్యనారాయణ

చేసిన పనిని ఇప్పటి పాలకులు చేయడం సరికాదన్నారు. విద్యా విధ్వంసానికి ఎన్నో కారణాలు ఉన్నాయని, పాలకులు వాటిపై దృష్టి సారించి పేద విద్యార్థులకు, గిరిజనులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని, పాఠశాలలలో మెరుగైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఉపాధ్యాయ వృత్తి అనేది సామాజిక బాధ్యతగా చేపట్టాలని సూచించారు.

విద్యా వ్యవస్థ నిర్వీర్యానికి పాలకులే కారణమని టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మిద్దెల సత్యనారాయణ అన్నారు. నేటికీ పలు ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు, అటెండర్లు లేక ఉపాధ్యాయులే చీపురు పట్టి పాఠశాలను శుభ్రం చేసుకునే దుస్థితి నెలకొందన్నారు. పాఠశాలల్లో మంచినీటి సదుపాయాలు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలను పాలకులు పరిష్కరించాలని అన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

పాఠశాలల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త: పాఠశాలల్లో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులకు వాస్యరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యాభోదన చేయాలని వచ్చే పరిక్షల్లో ప్రతిఒక్క విద్యార్థి 10/10 ఉత్తీర్ణత సాదించేల చూడాలని సూచించారు. తమ పాఠశాలలో మరుగుదొడ్లు, త్రాగు నీటి వ్యవస్త లేదని విద్యార్థి అడగ్గ వచ్చే రెండు నెలల్లో సమస్య పరిష్కరిస్తామని విద్యార్థులకు హామీనిచ్చారు. అదేవిదంగా నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల వివరాలు తనకు ఇవ్వాలని జిల్లా విద్యాదికారిని అదేశించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విదాల అభివృద్ధి చేందుతుందని..ప్రతి పథకం నేరుగా పేదలకే అందుతున్నాయన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపోందిన విద్యార్థులకు షీల్డులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికాని సుశిందర్ రావు, ఆర్డిఓ అనంత రెడ్డి, మున్సిపాలిటీ ఛైర్‌పర్సెన్ కప్పరి స్రవంతి, వైస్ ఛైర్ పర్సెన్ బర్ల మంగ, మాజి జెడ్పిటిసి మహిపాల్, నాయకులు గురునాథ్‌రెడ్డి, ప్రిన్సిపల్ లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పార్టీ శ్రేణులు తదితరులున్నారు.

ఫార్మాసిటీ బాధితులు పటాన్ చెరు పర్యటన

యాచారం డిసెంబర్ 1 ప్రభాతవార్త ప్రాణాలైనా హార్పిస్థం ఫార్మసీటిని రానివ్వం ఫార్మసీటి వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు హెచ్చరించారు. ఆదివారం యాచారం మండల పరిధిలో మేడిపల్లి నానక్ నగర్,తాడిపర్తి, కురుమిద్ద ఫార్మా సిటీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో చలో పటాన్చెరు బస్సు యాత్ర సామాజిక వేత్త స్వచ్ఛంద సంస్థ సేవకురాలు కవుల సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ..ఫార్మా సిటీ మన ప్రాంతంలో వస్తే ఎటువంటి సమస్యలు వస్తాయో తెలీసుకోవటానికి మేడిపల్లి, నానాక్నగర్, తాటిపర్తి, కురమిద్ద, మరలకుంట తండా రైతులు, కూలీలు, విద్యార్థులు, విద్యావంతులం మొత్తం 120 మంది రెండు బస్సుల్లో సంగారెడ్డి జిల్లాలో కాజిపల్లి,గడ్డ పోతారం, కిష్టయ్యపల్లి, పాషామైలారం గ్రామాలు చూసేందుకు వెళ్లినట్లు తెలిపారు. ఆ ప్రాంతంలో కంపెనీలు వెదజల్లుతున్న కాలుష్యం, వాటి వల్ల ఆ ప్రాంత ప్రజలు ఎట్లా ఆరోగ్యం, వ్యవసాయం నాశనమయ్యిందో స్వయంగా చూసినట్లు తెలిపారు. అక్కడికి వెళ్లిన వెంటనే వాసన భరించలేక ముక్కులు గుడ్డలు కట్టారని ,అక్కడ మహిళల తో మాట్లాడితే వారికీ ఎట్లా గర్భశ్రవాలు అయితున్నాయో విషయాలు తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో జీవన విధానం మారి ఎవ్వరు కూడా 5055 మించి బ్రతుకటం లేదని తెలుసుకున్నారు. చెరువుల్లో నీరు త్రాగి పశువులు పక్షులు చనిపోతున్నాయని. పొలాలు వ్యవసాయాన్ని పనికిరాకుండా పోతున్నాయని,బోరు భావులో నీరు తాగలేక చివరకు పశువులకు కూడా ఖివీ వాటర్ కొని ఇస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఈ ప్రాంతం లో పెట్టానియ్యొద్దు" పెడితే మీ ఆయుషషు పోయినట్టే అని తెలియచేసారు. మొత్తం ప్రాంతం చుసిన తర్వాత యాచారం మహిళలు, యువకులు, రైతులు కూడా ముక్త కంఠం తో "ఎట్టి పరిస్థిలో ఇక్కడ ఫార్మా పెట్టానిచ్చేది లేదని అసలు మాకు ఏ కంపెనీ వద్దని, మేము వ్యవసాయమే చేసుకుంటామని ఏమైనా సరే మా ఊర్లను కాపాడుకుంటాము అని యువత కూడా గట్టిగా శపథం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నిరంజన్, సత్యనారాయణ, మల్లేష్ , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలి

జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి

షాద్‌నగర్, డిసెంబరు 01 (ప్రభాతవార్త) : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఫరూఖ్‌నగర్‌లోని గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలందరు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎయిడ్స్‌లో దేశంలో మిజోరం

డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి

మొదటి స్థానంలో ఉండగా, రెండవ స్థానంలో నాగాలాండ్, మూడవ స్థానంలో మణిపూర్, నాల్గవ స్థానంలో ఆంధ్రప్రదేశ్, ఐదవ స్థానంలో తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయని వివరించారు. కావున వైద్య సిబ్బంది ఎయిడ్స్‌పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వాళ్లు సరైన చికిత్స తీసుకుంటే భయపడాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సురక్షితం లేని శృంగారం ద్వారా, కలుషితమైన రక్తము, వాడిన సూదుల వలన వస్తుందని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధితో స్త్రీ గర్భం దాల్చితే పుట్టబోయే బిడ్డకు కూడా ఎయిడ్స్ వ్యాపిస్తుందన్నారు. కానీ ఎయిడ్స్ వచ్చిన వారితో మాట్లాడడం వలన, చేతులు కలపడం వలన, కలిసి తిరగడం వలన, కౌగిలించుకోవడం, కలిసి భోజనం చేయడం వలన ఎయిడ్స్ వ్యాధి రాదని వివరించారు. ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని ఏఎన్ఎంలకు, ఆశాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ వైద్యా అధికారిని ప్రవీణ, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీరామ, చంద్రకళ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, హెల్త్ అసిస్టెంట్ రెడ్యానాయక్, రమేష్, రవికుమార్, మల్లేష్, బూర్గుల, చించోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

మున్సిపల్ నిధుల కేటాయింపులపై విచారణ చేయండి

బిఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్

షాద్‌నగర్, డిసెంబరు 01 (ప్రభాతవార్త) : షాద్‌నగర్ మున్సిపల్ నిధుల కేటాయింపులపై ప్రభుత్వం ప్రత్యేక విచారణ జరిపించాలని, ప్రజల వద్ద పన్నుల ద్వారా వసూలు చేసిన డబ్బులను నిధుల రూపంలో ఉంటే వాటి ద్వారా ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించాల్సిన పాలకులు, అధికారులు తమ హోదాల కోసం, ఆలంకరణలు, హంగులు, ఆర్భాటాల కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుందడం దారుణమని బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. షాద్‌నగర్ మున్సిపాలిటీకి సంబంధించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు, మౌళిక సదుపాయాల కల్పనలో అక్రమాలకు పాల్పడినట్లు విమర్శలు వస్తున్నాయని, దీనిపై విజిలెన్స్ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణంలో భారీ జాతీయ జెండా అంశంలో రూ.35 లక్షల రూపాయలు ఎజెండాగా పెట్టి ఏకపక్షంగా కొందరు తీర్మాణం చేసుకుంటున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందని, పట్టణంలోని పలు వార్డుల్లో అనేక సమస్యలు నెలకొని ఉంటే కేవలం జాతీయ జెండా పేరుతో రూ.35 లక్షలు ఖర్చుపెట్టడమేమిటని ప్రశ్నించారు. అధికారులు, పాలకవర్గాలు కుమ్మక్కై ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెడుతున్నారని, జవాబుదారీతనం లేకుండా అందినకాడికి దోచుకుంటున్నారని దొడ్డి శ్రీనివాస్ విమర్శించారు. అవసరమైతే మున్సిపల్ అవినీతి అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ తతంగంపై బీఎస్పీ అన్ని లెక్కలను బయటకు తీస్తుందని, ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పన్నుల విషయంలో కూడా కొన్ని అవకతవకలు జరిగాయన్న సమాచారం తన వద్ద ఉందని, చిన్న పనికి కూడా పెద్దఎత్తున బిల్లులు పెట్టి ఎక్కువ మొత్తంలో నిధులు డ్రా చేసినట్లు కొన్ని ఆధారాలు లభించారని, వాటిని కూడా విజిలెన్స్, ఇతర అధికారులకు వివరిస్తామని అన్నారు.

కాంగ్రెస్‌తో నిండుగా.. రైతన్నకు పండగ

బీఆర్ఎస్ హయాంలో అప్పులు.. ఆత్మహత్యలు
కాంగ్రెస్ వచ్చాక రుణమాఫీ, వరికి బోనస్
మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, డిసెంబరు 01 (ప్రభాతవార్త) : బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, ప్రజా సంక్షేమం మసకబారిందని, రైతులకు అప్పులు, ఆత్మహత్యలే మిగిలాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిందని, రుణమాఫీ, రైతు భరోసా, వరికి బోనస్ కార్యక్రమాల ద్వారా రైతులకు నిజమైన పండగ వచ్చిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నియంతృత్వ పాలనతో ఏడు లక్షల కోట్ల అప్పులు రాష్ట్రంపై రుద్దిందని ఆరోపించారు. ఒకవైపు ఈ అప్పుల ఊబి నుండి బయటపడుతూనే రాష్ట్రాన్ని ఆదుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించారని, ముఖ్యంగా రైతులకు సంబంధించి ఏకకాలంలో రుణమాఫీ, వరి ధాన్యానికి రూ.500 బోనస్ వంటి కార్యక్రమాల ద్వారా రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు, లక్ష్మీదేవిపల్లి, నారాయణపేట, తదితర ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. పాలమూరు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

జిల్లాకు ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో రూ.20,000 కోట్లు అదనంగా ఇచ్చేలా సీఎం చర్యలు తీసుకుంటున్నారని గుర్తుచేశారు. రాష్ట్రాన్ని పదేండ్లు పాటు నిర్వీర్యం ఛిన్నాభిన్నం చేసిన బీఆర్ఎస్ దీక్షా దివస్ చేయడం హాస్యాస్పదమన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, అగ్గనూరు విశ్వం, చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూరు బస్వం, మహ్మద్ అలీఖాన్ బాబర్, కొంకళ్ల చెన్నయ్య, బాల్‌రాజ్ గౌడ్, రాయికల్ శ్రీనివాస్, వీర్లపల్లి అన్వర్, సంగెం ఇబ్రహీం, చించోడ్ అనంతం, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథ్ యాదవ్‌కు దక్కిన అరుదైన గౌరవం

అంతర్జాతీయ సేవారత్న అవార్డుకు ఎంపిక



రఘునాథ్ యాదవ్‌ను సన్మానిస్తున్న యాదవ సంఘం నేతలు

షాద్‌నగర్, డిసెంబరు 01 (ప్రభాతవార్త) : షాద్‌నగర్ పట్టణానికి చెందిన నడికుడ రఘునాథ్ యాదవ్‌కు అరుదైన గౌరవం దక్కింది. సామాజిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ముందుకు పోతున్న రఘునాథ్ యాదవ్ అంతర్జాతీయ సేవారత్న అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 15న ఢిల్లీలో జరిగే అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు. రాష్ట్రానికి ఒకరి చొప్పున ఎంపిక చేసే ఈ అవార్డు తెలంగాణ రాష్ట్రంలో రఘునాథ్ యాదవ్‌కు దక్కడం పట్ల యాదవ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ అవార్డు ఎంపిక బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం.గౌతమ్‌ల ఆధ్వర్యంలో నడికుడ రఘునాథ్ యాదవ్ సేవలను గుర్తించి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ షాద్‌నగర్ తాలుకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్, మెండె కృష్ణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బాతుక దేవేందర్ యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, షాద్‌నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నక్క బాల్‌రాజ్ యాదవ్, దన్నాడ జంగయ్య యాదవ్, కొందుర్గు మండల అధ్యక్షుడు బుయ్యాని రవీందర్ యాదవ్, చౌదరిగూడ అధ్యక్షుడు అంకం శేఖర్ యాదవ్, నడికుడ రమేష్ యాదవ్, నడికుడ మహేందర్ యాదవ్‌లు పాల్గొని రఘునాథ్ యాదవ్‌ను అభినందించారు.

సింహగర్జన సభకు బయలు దేరిన దుద్యాల మాలలు

దుద్యాల,డిసెంబర్ 01, ప్రభాతవార్త: దుద్యాల మండల కేంద్రం నుండి హైదరాబాద్ లో జరిగే మాలల సింహ గర్జన సభకు మాలలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జై భీమ్... జై మాల... నినాదాలు చేశారు. మాలలను రిజర్వేషన్లకు దూరం చేసే కుట్ర జరుగుతుందన్నారు. వర్గీకరణ వద్దు..రిజర్వేషన్లే ముద్దు.. అని నినాదాలు చేశారు. పోరాడి హక్కులు సాధించుకుంటామని అన్నారు. సింహగర్జన సభ ద్వారా మాలల ఐక్యత ం చాటి చెబుతామన్నారు. సభకు బయలుదేరిన వారిలో కాసింపురం అంజిలయ్య, బ్యాగరి మోహన్, కావలి రమేష్, పోతుల దస్తయ్య, తొందుర్ ఇస్వయ్య, దూళ్ల దస్తప్ప, వెంకటయ్య, బందెలప్ప, దస్తప్ప, అనంతయ్య తదితరులు ఉన్నారు.

4న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రారంభోత్సవం

ఏర్పాట్లు పూర్తి చేస్తున్న అధికారులు

శామీర్‌పేట, డిసెంబరు 1, ప్రభాతవార్త

తుర్కపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చినట్లు, ఈ నెల 4వ తేదీన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ్మ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించనున్నట్లు మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను పూర్వ గ్రామపంచాయతీ కార్యాలయం భవనంలో ఏర్పాటు చేస్తున్నందున జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగ మేడ్చల్ ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. శామీర్‌పేట మండలానికి సంబంధించిన కొత్తగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను తుర్కపల్లిలో ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు ఇచ్చినందున గతంలో గ్రామపంచాయతీగ ఉన్న భవనంలో ప్రస్తుతం తాత్కాలికంగ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను ఏర్పాటు చేసి ప్రారంభించుకోవటం జరుగుతుందన్నారు. ఈ నెల 4వ తేదీన ఉదయం 11గంటలకు తుర్కపల్లిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రారంభోత్సవానికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ్మ విచ్చేస్తున్నట్లు, మల్కాజ్‌గిరి ఎంపిని, మేడ్చల్ ఎమ్మెల్యేను, అన్ని పార్టీల నాయకులను కూడ మాజీ సర్పంచుగా జి.కవితవేణుగోపాల్‌రెడ్డి ఆహ్వానిస్తున్నట్లు ఆయన అన్నారు. సహకరించిన జిల్లా సంబంధిత అధికారులు,మండల అధికారులు అందరు



తుర్కపల్లిలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను మంజూరు చేసినందుకు సిఎం రేవంత్‌రెడ్డికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి దన్యవాదాలు తెలిపి మాట్లాడుతున్న దృశ్యం

పాల్గొనాలని ఆయన కోరారు. దీనిలో ఆయనతో పాటు మండల నాయకులు ఊరడి వెంకటేశ, గ్రామ నాయకులు యు.చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు

కుల్కచర్ల, డిసెంబర్ 01, ప్రభాతవార్త : కార్తీక మాసం చివరి రోజు కావడంతో పాంబండ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని దేవాలయ కార్య నిర్వహణ అధికారి జి సుధాకర్ తెలిపారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవెలికిచెర్ల శ్రీ రామలింగేశ్వర దేవస్థానంలో కార్తీ

వ్యాసరచన పోటీల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీఓ షఫీ

ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వినియోగించుకోవాలి

ధారూరు,డిసెంబర్ 01, ప్రభాతవార్త: విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో వద్ద మండలంలో ఉన్న వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో పలువురు ప్రధానోపాధ్యాయులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ప్రభుత్వం ఎన్ని సౌకర్యాలు కల్పిస్తుందో దానిపై విద్యార్థులకు వివరించారు. మండలంలోని ఉన్న పాఠశాలలో అ ుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో తెలుగు మీడియం నుంచి ఉత్తీర్ణత సాధించిన నాగారం జిల్లా పరిషత్ విద్యార్థి ప్రేమలత, స్వాతిక, ఇంగ్లీష్ మీడియం ుంచి దీపిక, సాయిచరణ్ ల ు బహుమతుల ు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాల ుంచి ఉపాధ్యాయులు, కంప్యూటర్ ఆపరేటర్ మీనాక్షి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ అంజయ్య సిఆర్పి లు రాజశేఖర్ రవి సత్యనారాయణ పాల్గొన్నారు.

పోలీస్ కిష్టయ్య ప్రాణత్యాగం చిరస్మరణీయం

కిష్టయ్యకు నివాళులు అర్పిస్తున్న చైర్‌పర్సన్ పావని తదితరులు

ఘటకేసర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త: తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన పోలీస్ కిష్టయ్య త్యాగం వెలకట్టలేనిదని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘటకేసర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, పలువురు నాయకులు పాల్గొని కిష్టయ్య చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించి ఆయన ఆత్మత్యాగాన్ని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బర్ల కిష్టయ్య, మాజీ అధ్యక్షులు బర్ల లక్ష్మయ్య, కార్యదర్శి రెడ్డబోయిన శ్రీశైలం , ఎదులాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బాలరత్నం, ఉపాధ్యక్షులు కొట్మల్ రవి, నాయకులు ఉల్లి అంజనేయులు, బర్ల అంజనేయులు, ఐలయ్య, రాజు, శ్రీనివాస్, మహేశ్, నర్సింగ్‌రావు, గండయ్య, భాస్కర్, శివరాత్రి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలను సందర్శిస్తే అరెస్టులు చేయడం విడ్డూరం

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజి ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

విద్యార్థులను సమస్యలు అడిగితెలుసుకుంటున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజి ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త: గరుకులాల బాట కార్యక్రమంలో బాగంగా గురుకులాలను సంరక్షించుకోవాలని సందర్శిస్తే అరెస్టులు చేయడం విడ్డూరమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజి ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని శేరిగూడలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను, ఇబ్రహీంపట్నం నల్లకంచే వద్ద కస్తూర్భ గాంధీ బాలికల పాఠశాలను ఆయన సందర్శించి..విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి గురుకులాలను సందర్శిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రాజకీయం చేయాలని చూస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గురుకులాలు అభివృద్ధి చేందాయన్నారు. విద్యార్థులకు కనీసం సరిపడ మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, ఆడుకోవడానికి మైదానం లేదన్నారు.కనీస అవసరాలైన బెడ్‌షీట్లు, దుస్తులు, బూట్లు ఇప్పటివరకు అందజేయలేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. విద్యావ్యవస్తను నడపడం ముఖ్యమంత్రితో కాకపోతే విద్యాశాఖను బిఆర్ఎస్ పార్టికి అప్పజెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎర్రోల్ల శ్రీనివాస్, రాజారం యాదవ్, వాసుదేవ రెడ్డి, అంజనేయ గౌడ్, స్థానిక నాయకులు జెర్కొని రాజు, కృపేష్, కర్నె అరవింద్ తదితరులున్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మేడ్చల్, డిసెంబర్ 1. ప్రభాతవార్త ః ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మేడ్చల్ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పునరుద్దరణ శక్తి అనే అంశంపై ఈ పోటీలు జరిగాయి. ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మొదటి మూడు స్థానాల్లో గెలుపొందిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఎంఈఓ రంగాచారీ, ప్రధానోపాధ్యాయులు అనంత పద్మనాభం, రాజిరెడ్డి, ఉపాధ్యాయులు మాధవి, కవిత పాల్గొన్నారు.

తెలంగాణ రైజింగ్..రోడ్లు శుభ్రత

ఘటకేసర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త: ఘటకేసర్ పట్టణంలో ఆదివారం తెలంగాణ రైజింగ్ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. కొండాపూర్ రోడ్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ కార్మికులతో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. చీపూరు చేత బూని రోడ్డుపై ఉన్న చెత్తచెదారాన్ని తొలగించే పనులు చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా పలువార్డులో స్వచ్ఛతా పనులు చేశారు. ప్లాస్టిక్ నివారణకు కార్యాచరణ రూపొందించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేదించేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు బర్ల శశికళ దేవేందర్, శానిటేషన్ ఇంచార్జ్ శ్రీనివాస్, రాజేశ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు మారుతీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు కేశవపట్నం అంజనేయులు, ఫయిమ్ తదితరులు పాల్గొన్నారు.

పరిపాలన పేరుతో విధ్వంసం సృష్టించారు

అశాస్త్రీయంగా జిల్లాలు, మండలాల ఏర్పాటు
ఇప్పట్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేవు
షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, డిసెంబరు 01 (ప్రభాతవార్త) : గత బీఆర్ఎస్ ప్రభత్వ హయాంలో పరిపాలన పరంగా విధ్వంసం సృష్టించారని, ఫలితంగా ప్రజలు అవసరంలేని విషయాలతో బాధలు పడుతున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం సందర్భంగా పలువురు విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి మొదలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల వరకు తమకు ఇష్టం వచ్చినట్లు మండలాలు ఏర్పాటు చేసి ఆయా గ్రామాలను అందులో బలవంతంగా విలీనం చేశారని, ప్రజాభిప్రాయాలకు ఎక్కడా విలువ ఇవ్వలేదని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. నియోజకవర్గంలో మొగిలిగిద్ద గ్రామ ఆవశ్యకత ఎంతో ఉందని, సదరు గ్రామాన్ని మండలంగా చేయకుండా కావాలని గత పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. ఇక గ్రామ పంచాయతీల విషయానికి వస్తే అడ్డగోలు రాజకీయాలతో గత ప్రజా ప్రతినిధి కుటుంబ సభ్యుల ప్రమేయంతో గూడూరు, వెంకమ్మగూడ లాంటి గ్రామాలకు ఇష్టం లేకుండానే ఆయా మండలాల్లో విలీనం చేశారని తెలిపారు. అదేవిధంగా శంషాబాద్ జిల్లా కేంద్రం అవుతుందని అబద్దాలు చెప్పి కలెక్టరేట్ అక్కడే ఏర్పాటవుతుందని చెప్పి కేసీఆర్ దొరల భూముల ధరలు పెంచడానికి కొంగరకలాన్ కేంద్రంగా కలెక్టరేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై కీలక వ్యాఖ్యలు

షాద్‌నగర్‌లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి మీడియా అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయ్యిందని, రెండవ సంవత్సరంలో ఆ దిశగా ఆలోచిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. జర్నలిస్టులకు స్థలాలు ఇచ్చేది పక్కానే గానీ దానికి కొంత సమయం ఉందని దాటవేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు కొంకళ్ల చెన్నయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, బాల్‌రాజ్ గౌడ్, చెంది తిరుపతి రెడ్డి, అనంతం, వీర్లపల్లి అన్వర్, రాయికల్ శ్రీనివాస్, రఘు, సంగెం ఇబ్రహీం, నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వాహణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 1, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని వివిధ మండలాల్లో ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగ ఆదివారం విద్యా దినోత్సవాన్ని నిర్వహించి, పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. జిల్లాలో విద్యార్థులకు రెన్యువబుల్ ఎనర్జీ రిసోర్సెస్ అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి పేర్కొన్నారు. ప్రతి మండలంలో వ్యాసరచన పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేసినట్లు తెలిపారు. మండలాల్లో బహుమతులు పొందిన విద్యార్థులు సోమవారం 2న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్కాజ్‌గిరిలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నందున వారంత పాల్గొనాలని సూచించారు. సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు వ్యాసరచన పోటీలు ఉంటాయని, దీనిలో పాల్గొనే ఆ విద్యార్థులు 1.30గంటల వరకు రిపోర్టు చేయాలని డిఇఓ విజయకుమారి పేర్కొన్నారు.

తుర్కపల్లిలో అన్న ప్రసాద కార్యక్రమం

శామీర్‌పేట, డిసెంబరు 1, ప్రభాతవార్త తుర్కపల్లి గ్రామంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి శివరాజయ్య ఆధ్వర్యంలో అన్నప్రసాద (అన్నదానం) కార్యక్రమం జరిగింది. ఆదివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో ఆర్యవైశ్యసంఘం వారి ఆధ్వర్యంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వి.రమేశ్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి బి.నాగేశ్‌గుప్త, అదనపు ప్రధాన కార్యదర్శి కేదార్నాథ్, కార్యనిర్వాహణకార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా మాజీ అధ్యక్షులు చందా నాగభూషణం, మాజీ సర్పంచు జ్యోతిసత్యనారాయణ, డైరక్టర్ శ్రీనివాస్‌గుప్త, ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, బి.వెంకయ్యగుప్త. పలువురు సభ్యులు,పలువురు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 18వ మహాపడి పూజా కార్యక్రమం

శామీర్‌పేట, డిసెంబరు 1, ప్రభాతవార్త

బాబుగూడలో శ్రీఅయ్యప్పస్వామి 18వ మహాపడి పూజా కార్యక్రమం ఘనంగ జరిగింది. ఆదివారం శామీర్‌పేట మండలంలోని బాబుగూడ గ్రామంలో శబరిమళ సన్నిదానం తంత్రి మహేశ్ మోహన్ ఆధ్వర్యంలో బాచుపల్లి మధుసూదన్‌రెడ్డి, సింగిరెడ్డి మాదవరెడ్డిలు 18వ మహాపడి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజతో శ్రీఅయ్యప్పనామస్మరణతో సన్నిదానం మారుమోగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో శామీర్‌పేట, మూడుచింతలపల్లి, అల్వాల్, తూంకుంట పలు మండలాలు, మున్సిపాల్టీల నుంచి అయ్యప్పమాలధార స్వాములు పాల్గొన్నారు.

కుల గణనను సమర్థిస్తాం.. కానీ ఆచరణలో కూడా పెట్టాలి

షాద్‌నగర్, డిసెంబరు 01 (ప్రభాతవార్త) : షాద్‌నగర్ పట్టణంలో బీసీ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీఎస్పీ, డీఎస్పీ, ఎంఆర్‌పీఎస్ రాజ్యాంగ పరిరక్షణ సమితి, వికలాంగుల సంఘం, తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కులగణనను సమర్థిస్తున్నాం కానీ ఆచరణలో పెట్టకుంటే ఉపయోగం లేదని అన్నారు. ఇది మరో సమగ్ర కుటుంబ సర్వే మాదిరి కాగితాలకే పరిమితం కాకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీలోని బీసీలదేనని అన్నారు. ఎలక్షన్లు వస్తే డబ్బు పంచడానికి మనమే కావాలి, ఓట్లు వేయడానికి మనమే కావాలి కానీ సీటు మాత్రం రాదని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. బీసీల కుర్చీలపై అగ్రకులాల కబ్జా ఇంకెన్నాళ్లు అని వారన్నారు. బీసీలు, ఎస్సీ, ఎస్టీలు అంతా ఏకమైతే అగ్రకులాల బలం చచ్చిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెబాబయ్య, బీసీ జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ, రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షుడు రాము, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ్మ మాది, బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ ముదిరాజ్, బీఎస్పీ తాలుకా అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి నరసింహ్మ చారి, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు మల్లేష్, బీసీ సేన నందిగామ కుర్మ కృష్ణ, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సర్దార్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్‌గా సురేందర్‌రెడ్డి

-వైస్ చైర్మన్‌గా చిన్న జంగయ్య నియామక ఉత్తుర్వులు జారీ

చేవెళ్ళ, డిసెంబరు 1, ప్రభాతవార్త షాబాద్ మండలం సర్దార్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్‌గా పీసరి సురేందర్‌రెడ్డిని నియమిస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వైస్ చైర్మన్‌గా బోడ చిన్న జంగయ్యను, సభ్యులుగా మహ్మద్ అక్బర్ పాషా, గౌండ్ల నర్సింలు, అమ్‌గోత్ లలీత, బాలక్రిష్ణారెడ్డి,కావలి రమేష్, పి.శ్రీనివాస్‌రెడ్డి,కొత్త జైపాల్‌రెడ్డి,బి.సత్యనారాయణ,షాబాద్ సహకార సంఘం చైర్మన్, జిల్లా మర్కెటింగ్ అధికారి, వ్యవసాయ శాఖ ఎడి, సర్దార్‌నగర్ గ్రామ పంచాయతీ అధికారిలను నియమిస్తున్న అదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

సింహ గర్జన విజయవంతం

ఆమనగల్లు, డిసెంబర్01,ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలల హక్కులను కాలరాసేందుకు ప్రయత్నిస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని ఆమనగల్లు మాల సామాజిక వర్గ ప్రజలు పెద్ద ఎత్తున నినదించారు.మాలల డిమాండ్‌లను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకే ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ సింహగర్జన కార్యక్రమం చేపట్టామన్నారు. సింహ గర్జనను విజయవంతం చేసేందుకు ఆమనగల్లు మాల సామాజిక వర్గం పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలి వెళ్ళింది.కార్యక్రమంలో కాలే మల్లయ్య, లండం చంద్రయ్య, గోరటి నర్సింహ్మ, గోరటి దేవేందర్, ఎనుముల రమేశ్, జగన్, రాజు, చెన్నకేశవులు, వెంకటేశ్, యాదయ్య, కోరే రవి, లండం మల్లేశ్, మహేశ్, రాములు, వెంకటేశ్, భరత్, రాంచంద్రయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుడు మృతి.. ఆర్థికసాయం అందజేత

ఘటకేసర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త: ఘటకేసర్ మున్సిపల్ కార్మికుడు కట్ట మనోజ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ చేరుకొని ఆర్థికసాయం అందజేశారు. ఆదివారం చైర్‌పర్సన్ మనోజ్ మృతదేహంపై పూలమాళ వేసి శ్రద్దాంజలి ఘటించి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మున్సి పల్ కార్యాలయం నుంచి రూ.10,000లు, ఆర్థికసాయం చేయగా చైర్‌పర్సన్ రూ.5,000లు మొత్తం రూ.15 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు.

దుద్యాల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

దుద్యాల,డిసెంబర్ 01, ప్రభాతవార్త: దుద్యాల్ మండల కేంద్రంలో మండల విద్యాధికారి విజయ రామారావు పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి వ్యాసరచన పోటీలు పునరుత్పాదక శక్తి వనరుల పైన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరి కొంతమంది విద్యార్థులు చిత్ర లేఖనంపై ఆసక్తి చూపడం వల్ల ఎంతోవో విజయ రామారావు ఆ విద్యార్థులకు అవకాశం కల్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుద్యాల ుండి 32 మంది, హకీంపేట ుండి 9 మంది, కుదురుమల్ల ుండి 8 మంది, చెట్టుపల్లి తాండ కేజీబీవీ ుండి 14 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ మండల స్థాయి కార్యక్రమంలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లప్ప, అభయ్ కుమార్, శ్రీనివాస్, సుధాకర్ రావు, రవీందర్, రమేష్ చెట్టుపల్లి తండా కేజీబీవీ ుండి రాధిక, హకీంపేట పాఠశాల ుండి జ్యోతి, కుదురు మల్ల పాఠశాల నుండి శోభారాణి పాల్గొన్నారు.

లగచర్లలో ఫార్మసిటీ రద్దు వామపక్షాల విజయం

-ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు వామపక్ష పార్టీల కృషి..
-పోరాటంలో పాల్గొన్న లగచర్ల గిరిజనులకు, రైతులకు ధన్యవాదాలు

దుద్యాల,డిసెంబర్ 01, ప్రభాతవార్త: మండలంలోని లగచర్ల, రోటి బండ తండా, పులిచర్ల కుంట తండా, హకీంపేట్, పోలేపల్లి గ్రామాల్లో వామపక్ష నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, చంద్రయ్య, సతీష్ తదితరులు పర్యటించారు. లగచర్లలో ఫార్మా కంపెనీ రద్దవ్వడం వామపక్షాల విజయం అన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు తమ కృషి ఫలించింది అన్నారు. వామపక్షాల తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆయా గ్రామాలలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. లగచర్లలో జరిగిన ఘటన నేపథ్యంలో బాధిత కుటుంబాల ు, ప్రజల ు ప్రత్యక్షంగా కలుసుకోవడానికి పది వామపక్ష పార్టీలు, పత్రినిదుల బృందం గ్రామాలు పర్యటించింది అన్నారు. ఇక్కడి ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని, రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించామని, లగచర్ల ప్రాంతంలోని భూములు సారవంతమైనవి, తొండలు గుడ్లు పెట్టే భూములు కావు, రైతులు రెండు పంటలు పండిస్తున్నారు. ఆ పొలాలలో చెరువులు, కుంటలు బోర్లు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఫార్మాకు, ఇండస్ట్రీకి భూములు సేకరణ చేయొద్దని చర్చించడం జరిగింది అన్నారు. ఆయా గ్రామాలలో ప్రజలపై పెట్టిన కేసుల ు ఎత్తివేయాలని సిపిఎం పార్టీగా ప్రభుత్వాన్ని కోరుతం అన్నారు. తక్షణమే లగచర్ల ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించి ప్రజలకు స్వేచ్ఛగా జీవించే హక్కుల ు కల్పించాలి. భూ సేకరణ విషయంలో 2013 చట్టాన్ని అమలు చేయాలని కోరుతున్నాము. నాలుగు గ్రామాల్లో రైతుల నిర్బంధ ఖండం నిలిపివేయాలి పోలీస్ క్యాంపులు ఎత్తి వేయాలి. మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.గిరిజ ులు వద్ద తీసుకున్న సెల్ ఫోన్ల వెంటనే ఇవ్వాలి. పోలీస్ క్యాంపుల ు ఎత్తివేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఏడో గ్యారెంటీ స్వేచ్ఛ, ప్రజాస్వామ్య పునరుద్ధరణ చర్యలు లగచర్లలో చేపట్టాలి ప్రజలకు ధైర్యం ఇచ్చే విధంగా స్వేచ్ఛ వాతావరణం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఒప్పించడం జరిగింది అన్నారు. రైతుల ు ఇబ్బంది పెట్టమని రైతుల భూముల్లో ఫార్మా రద్దు చేయడం సంతోషదాయకమని రాబోయే కాలంలో రైతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకునేందుకు ప్రయత్నం చేయాలని ప్రభుత్వం పట్టా భూములలో బోర్లు బావులు అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు వికారాబాద్ జిల్లా కమిటీ తరపున ప్రభుత్వానికి కోరుతూ కృతజ్ఞతలు చెప్పడం జరిగింది అన్నారు. ఫార్మా రద్దు వల్ల ప్రజలు ఆనందంగా ఉన్నారు. అని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

పోలీసు కిష్టయ్య త్యాగం వేలకట్టలేనిది

కొడంగల్ రూరల్, డిసెంబర్ 1, ప్రభాతవార్త: పోలీసు కిష్టయ్య త్యాగం వేలకట్టలేనిది, తెలంగాణ మలిదశ పోరాటం లో ప్రత్యేక తెలంగాణ సాధనకై ప్రాణాలర్పించిన పోలీసు కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి కార్యక్రమాన్ని కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు పోలీసు కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య ముదిరాజ్,, కొడంగల్ మండల అధ్యక్షుడు అడ్వొకేట్ వెంకటయ్య ముదిరాజ్ లు మాట్లాడుతూ, పోలీసు కిష్టయ్య ప్రాణత్యాగం వెలకట్టలేనిదన్నారు. ఎందరో వీరుల ఆత్మార్పణ వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ లకు రాజకీయ సామాజిక రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ముదిరాజులను బీసీడీ నుంచి బీసీ ఏ, లోకి మారుస్తామని ఎలక్షన్ మేనోఫెస్టో ఉందని తెలిపారు ఇచ్చినమాట రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలని తెలియజేశారు, ఈకార్యక్రమంలో ముదిరాజ్ ల సంఘం రాష్ట్ర యువసేన ప్రధాన కార్యదర్శి జగతి అశోక్ ముదిరాజ్ ,కొడంగల్ యూత్ అధ్యక్షుడు బొగ్గుల బాలరాజు ముదిరాజ్,నీటూర్ మాజీసర్పంచ్ సున్నం వెంకటయ్య ముదిరాజ్, మాటూరు హన్మంతు ముదిరాజ్,కిష్టయ్య ముదిరాజ్, సాయప్ప ముదిరాజ్, సున్నపు అరుణ, కూర సుమిత్రమ్మ, లక్ష్మీ, కూర అమృతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వహణ

కొల్చారం, డిసెంబర్ 1ప్రభాతవార్త: ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలోభాగంగా ఆదివారం కొల్చారం మండలంలోని అన్నిప్రాథమికోన్నత,ఉన్నత,కేజీబీవీ, టీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు "పునరు త్పాదక శక్తి వనరులు" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రావు, మండల వనరుల సిబ్బంది సంపత్, రాజశేఖర్, శ్రీనివాస్, అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్ యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు సృజనాత్మకతను వెలికితీస్తాయి

షాబాద్, డిసెంబర్ 1, ప్రభాతవార్త :

వ్యాసరచన పోటీలు విద్యార్థుల్లో సృ